# Blood Donation Camp on 11th December – News Paper Clippings

## విద్యార్థులు సామాజిక సేవ అలవర్చుకోవాలి

గుడుపల్లె, డిసెంబరు 11: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలని ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.లోకనాథ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ద్రావిడ వర్సిటీ ఎన్ఎస్ఎస్, పీఈఎస్ వైద్య కళాశాల విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో ద్రావిడ ఆరోగ్యకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. వారికి నిర్వాహకులు ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, పీఈఎస్ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డా.వేణుగోపాల్,



రక్తదానం చేస్తున్న సిబ్బంది

ఎస్ఐ వెంకటేష్, ఎన్ఎస్ఎస్ కొఆర్డినేటర్ డా.చిన్నరెడ్డయ్య ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. శ్రీప్రియ, డా. పళణీ, డా. గోపాల్ డా. కేశవమూర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 12 December 2019
https://epaper.andhrajyothy.com/c/46782194

## రక్తదానం.. ప్రాణదానం



రక్తదానం చేస్తున్న వర్సిటీ అధ్యాపకురాలు



రక్తదానం చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న వీసీ

- ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి
- ద్రవిడ వర్సిటీ వీసీ ఆచార్య లోకనాథరెడ్డి

కుప్పం: ప్రతి ఒక్కరూ రక్తాదానం చేసి ప్రాణదాతలు కావాలని ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్లర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి అన్నారు. బుధవారం వర్సిటీలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పీఈఎస్ మెడికల్ కళాశాల సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సమాజసేవ పట్ల అవగాహన కలిగి పెంచుకోవాలన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇది పవిత్ర యజ్ఞమని అన్నారు. త్వరలో కంగుంది ప్రాంతంలో 32 గ్రామాల్లో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అనురాధ మాట్లాడుతూ.. రక్తదానం చేసిన వారికి క్యాన్సర్ వంటి వ్యాధులు రావన్నారు. శిబిరంలో భాగంగా వర్సిటీ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ వర్సిటీ తరపున ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చిన్నరెడ్డెయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు గోపాల్, పళని, కేశవమూర్తి, పీఈఎస్ మెడికల్ సూపరింటెండెంట్ వేణుగోపాల్, గుడుపల్లె ఎస్ఐ వెంకటేశ్వర్లు, శ్రీప్రియ, శ్రీకుమార్, పీఆర్ఓ మురళీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సాక్షి చిత్తూరు Thu, 12 December 2019
https://epaper.sakshi.com/c/46763511

## రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి



ద్రావిడ వర్సిటీలో రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో వీసీ ఆచార్య జి.లోకనాథరెడ్డి, రిజిస్ట్రార్ అనురాధ తదితరులు

ద్రావిడ విశ్వవిద్యాలయం (కుప్పం గ్రామీణ), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో రాణించాలని వీసీ ఆచార్య జి.లోకనాథరెడ్డి పేర్కొన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో బుధవారం జాతీయ సేవాపథకం సమన్వయకర్త డా. చిన్నరెడ్డెయ్య, పీఈఎస్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య అనురాధ మాట్లాడుతూ.. రక్తదానం చేస్తే ఎలాంటి హాని ఉండదని.. క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా ఉండాలంటే తరచూ రక్తదానం చేయాలన్నారు. శిబిరానికి 92 మంది విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులు హాజరుకాగా.. వీరిలో 50 మంది రక్తదానం చేశారు. శిబిరంలో గుడుపల్లె ఎస్సై వెంకటేశ్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారిణి డా.శ్రీప్రియ, పీఈఎస్ ఆస్పత్రి వైద్యులు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.